ప్రతి పల్లెనూ అభివృద్ధి చేశాం

- పట్టణాలతోపాటు గ్రామాల రూపురేఖలు మార్చేశాం
- అయినా టీడీపీ నాయకులకు అభివృద్ధి కనిపించడం లేదు
- ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి


ప్రజలకు అభివాదం చేస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

బేతంచెర్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ప్రతి పల్లెనూ అభివృద్ధి చేశామని, అయితే టీడీపీ నాయకులకు మాత్రం కనిపించడం లేదని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణాలతోపాటు గ్రామాలకు మౌలిక వసుతులు కల్పించామని, ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వర్తింపజేశామన్నారు. ప్రజలకు మంచి జరుగుతుంటే ఓర్వలేని టీడీపీ నాయకులు అసత్యారోపణలు చేస్తున్నారని, తాము వేయించిన రోడ్లలోనే వెళ్తూ విమర్శలు చేస్తున్నారని మంత్రి ధ్వజమెత్తారు. శుక్రవారం మండలంలోని కొలుములపల్లె, ముద్దవరం, ముసలాయిచెర్వు, బలపాలపల్లె, మర్రికుంట, ఎం. పేండేకల్లు గ్రామంలో మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బాణ సంచా పేలుస్తూ, మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. మంత్రికి హారుతులు పడుతూ, బంతి పూల వర్షం కురిపిస్తూ మహిళలు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆయా గ్రామాల్లో బుగ్గనకు మద్దతుగా యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కొలుములపల్లె గ్రామంలో మంత్రి బుగ్గన చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై 30 కుటుంబాలు, బలపాలపల్లె గ్రామంలో 5 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. బుగ్గన వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అలాగే ముద్దవరం గ్రామంలో జాన పద కళాకారుడు మంటి సూరి మంత్రి బుగ్గన చేసిన అభివృద్ధిని వివరిస్తూ పాడిన పాట ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. బేతంచెర్ల నుంచి కొలుములపల్లె, ముద్దవరం, ఎం, పేండేకల్లు గ్రామాల మీదుగా డబుల్ రోడ్డు వేయడం అభివృద్ధి కాదా అని టీడీపీ నాయకులను మంత్రి ప్రశ్నించారు. ముసలాయిచెర్వు, కొలుములపల్లె, బలపాలపల్లె, బుగ్గానిపల్లె, మర్రికుంట గ్రామాలతో పాటు ఏలాంటి రహదారి సౌకర్యం లేని పల్లెలకు రోడ్డు వేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డోన్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిద్దామని బుగ్గన వివరించారు.

అసత్యారోపణలే లక్ష్యంగా టీడీపీ నాయకుల ఎన్నికల ప్రచారం

టీడీపీ నాయకులు అసత్యారోపణలే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారని మంత్రి బుగ్గన ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వస్తే ఏమి చేస్తామనే విషయాన్ని వివరించకుండా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోపాటు తనను విమర్శిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీహెచ్‌సీగా మార్చుచేసి 8 మంది వైద్యులను అందుబాటులోకి తెచ్చి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న మాట వాస్తవం కాదా అన్నారు. దీనికి తోడు గోరుమాను కొండ వద్ద అధునాతన వసతులతో బీసీ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఐటీఐ కళాశాల, ఎంఎస్ఎమ్ సెంటర్ నిర్మించామన్నారు. రూ. 351 కోట్లతో వాటర్ గ్రిడ్ పథకం కింద మొదటి విడతలో గోరుకల్లు రిజర్వాయర్ నుంచి కృష్ణా జలాలు బేతంచెర్ల పట్టణానికి సరఫరా చేస్తున్నామని, మరో నెల రోజుల్లో మండలంలోని ప్రతి ఇంటికీ శుద్ధమైన నీరు అందజేస్తామన్నారు. ఒక్కో కుటుంబానికి అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత, సున్నా వడ్డీ పథకాలే కాకుండా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు వైఎస్సార్ పెంఛన్ కానుక, విద్యార్థులకు విద్యా, వసతి దీవెనలు లాంటి పథకాలు అమలు చేశామని వివరించారు. మీకు మేలు జరిగింటేనే నాకు ఓటు వేయండని చెప్పిన దమ్ము, ధైర్యం ఉన్ననాయకుడు సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు.


మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో కొలుములపల్లె టీడీపీ నాయకులు

మా కుటుంబంపై చూపుతున్న అభిమానం మరువలేనివి....


బలపాలపల్లె గ్రామంలో మంత్రిని గజమాలతో సత్కరిస్తున్న మహిళలు, గ్రామస్తులు

వందేళ్లుగా మా కుటుంబంపై ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు మరువలేమని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో డోన్ నియోజకవర్గం నుంచి 2014, 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికై ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఇంత అభివృద్ధి చేయడానికి సాధ్యం అయ్యిందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో తనతోపాటు, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా మంత్రి బుగ్గన ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, జెడ్పీటీసీ శివ లక్ష్మి, ఉర్దూ అకాడమీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్లు ముర్తుజావలీ, ఖాజా హుసేన్, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, బలరామిరెడ్డి, లక్ష్మి రెడ్డి, గూని నాగరాజు, బుగ్గన కుమార్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, కృష్ణారెడ్డి, మురళీధర్‌రెడ్డి, డక్కి శేఖర్, తిమ్మగురుడు,బ్రహ్మేశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, మునిస్వామి, సుదర్శన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, సిద్దు, ఎద్దులన్న, మౌలాలీ, తిమ్మయ్య, పరమేష్, సూర్య ప్రకాశ్ రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, దస్తగిరి, సర్పంచ్‌లు వేణుగోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి బుగ్గన ప్రచారం

డోన్ టౌన్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శనివారం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఉదయం 9 గంటలకు పోట్టి శ్రీరాముల విగ్రహం, 10గంటలకు పాతపేట శ్రీరాముల దేవాలయం వీధి, 11 గంటలకు కొత్తపేటలో మంత్రి ఎన్నికల ప్రచారం చేయనున్నారు. అదేవిధంగా సాయంత్రం 4గంటలకు తారకరామనగర్, 5 గంటలకు అక్షర స్కూల్, 6గంటలకు ఇందిరానగర్ (ఆంజనేయస్వామి టెంపుల్) తదితర ప్రాంతాల్లో మంత్రి ప్రచారం చేస్తారు.

నేడు ఎమ్మెల్యే కాటసాని రోడ్‌షో

కొలిమిగుండ్ల: మండలంలో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి తెలిపారు. కల్వటాల, తిమ్మనాయినపేట, నాగిరెడ్డిపల్లె, హనుమంతు గుండం గ్రామాల్లో రోడ్‌షో ఉంటుందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

గజవాహనంపై చెన్నకేశవస్వామి

బేతంచెర్ల: పట్టణంలోని గౌరిపేటలో వెలసిన చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేతుడైన చెన్నకేశవస్వామిని శుక్రవారం రాత్రి గజవాహనంపై పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన మహామంగళహారతి నిర్వహించారు. సాయంత్రం ఆలయం నుండి ప్రత్యేకంగా అలంకరించిన రథంలో శ్రీదేవి, భూదేవి సమేతుడైన చెన్నకేశవస్వామి ఉత్సవమూర్తులను గజవాహనంపై ఆశీనులుగావించి దేవాలయం నుండి నీల్ల ట్యాంకు, కొత్తబస్టాండు, సీసీయస్ మీదుగా పాతబస్టాండు వరకు మేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మారుతి కృష్ణ, బుగ్గన విశ్వనాథ్‌రెడ్డి,సుధాకర్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విగ్రహ ప్రతిష్ట పూజలు ప్రారంభం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని బెలుంలో మారెమ్మతల్లి, సత్యమ్మ, నాభిశిల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. శిథిలావస్థలో ఉన్న ఆలయాలను జీర్ణోద్ధరణ చేపట్టారు. వేదపండితులు మొదటి రోజు యాగశాల ప్రవేశం, గోపూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణం తదితర పూజలు చేశారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆదివారం విగ్రహాల ప్రతిష్ట చేయనున్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

కోవెలకుంట్ల: పట్టణంలోని సీవీ రామన్ కళాశాల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడ్డాడు. శుక్రవారం ఎస్ఐ రాజ్‌కుమార్ అందించిన సమాచారం మేరకు..బాబానగర్ కాలనీకి చెందిన చల్లా సుబ్బారెడ్డి కొన్ని డాక్యుమెంట్లు జీరాక్స్ తీసుకుని ఇంటికి వస్తుండగా కలుగొట్లకు చెందిన ఆటో ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం నంద్యాల ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు అంతరాయం ఉంటుందని, ప్రజలు, వ్యాపారులు, రైతులు సహకరించాలని ఏఈ కోరారు.

డోన్ పట్టణంలో....

డోన్ టౌన్ : యు.కొత్తపల్లె సబ్ స్టేషన్ పరిధిలోని డిగ్రీ కళాశాల ఫీడర్ కింద మరమత్తుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నాగేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి సాయిత్రం 6 గంటల వరకు డిగ్రీ కళాశాల, దొరపల్లె రోడ్డు, ఫ్యాక్టరీలకు కరెంటు ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

కౌలు రైతు ఆత్మహత్య


అవుకు: మండల పరిధిలోని కాశీపురం గ్రామానికి చెందిన కౌలు రైతు అప్పుల బాధతో ఉరి వేసుకున్న ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు...బిరుపంటి పుల్లయ్య(34) నాలుగు ఎరకాల భూమిని కౌలుకు తీసుకుని మిరప పంట సాగు చేశాడు. పంట అనుకునంత దిగుబడి రాకపోవడంతో రూ.6 లక్షలు అప్పు అయింది. అప్పుల బాధలు భరించలేక ఇంట్లో ఎవరులేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య యశోధ, కుమారుడు, కుమార్తె ఉంది. మృతుడి తల్లి లక్ష్మిదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ కిరణ్ బాబు తెలిపారు.

అవాస్తవాలు ప్రచారం చేసి అభాసుపాలు కావద్దు


సమావేశంలో మాట్లాడుతున్న నరసింహులు

డోన్ : 2014 నుంచి డోన్ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా వరుస విజయాలు సాధించిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి జీవితం తెరచిన పుస్తకం అని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధక్షులు నరసింహులు అన్నారు. ప్రముఖ న్యాయవాదులు నాగభూషణంరెడ్డి, కురిమెట్ల నారాయణ, విశ్వనాథ్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, రవి ప్రకాష్, బోయ మోహన్‌తో కలిసి మంత్రి స్వగృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి నామినేషన్ పెండింగ్ అంటూ టీడీపీ నాయకులు, ఎల్లో మీడియా అసత్య ప్రచారాన్ని ఆయన తప్పుపట్టారు. ఎన్నికల కమిషన్ నియమనిబంధనల ప్రకారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తన ఆస్తుల వివరాలను నామినేషన్‌కు సంబంధించిన అనుబంధ పత్రాల్లో వివరంగా తెలియజేశారన్నారు. ఈ విషయంపై అవగాహన లేని టీడీపీ నాయకులు, ఎల్లో మీడియా అనాలోచితంగా ముందస్తుగా తప్పుడు కథనాలను ప్రచారం చేయడం దారుణం అన్నారు. బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్వతహాగా 2014 వరకు వ్యాపారాలు చేసిన చరిత్ర అందరికి తెలుసున్నారు. తనకున్న ఆస్తిలో ప్రతి రుపాయి గురించి ఎన్నికల సంఘం అనుబంధ పత్రంలో పేర్కొన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. టీడీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా అత్యుత్సాహం ప్రదర్శించి ప్రజల్లో అబాసుపాలు కావద్దని సూచించారు.

పాలిసెట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల పరిశీలన


పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న నాగేశ్వరరావు

బేతంచెర్ల: పట్టణంలో శనివారం జరిగే పాలిసెట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను విజయవాడ నుంచి వచ్చిన డిప్యూటీ డైరక్టర్ నాగేశ్వరావు శుక్రవారం పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని సూచించారు. పరీక్షకు 1140 మంది విద్యార్థులు హాజరవుతారని ఐదు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్ తెలిపారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక


ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన పంచమపేట కాలనీవాసులు

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలోని పంచమపేట కాలనీకి చెందిన 20 టీడీపీ కుటుంబాలు శుక్రవారం ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. మట్టా పెద్దరోగెన్న, మట్టా చిన్నరోగేన్న, మట్టా గురుమూర్తి, గురుప్రసాద్, ప్రభాకర్, చెన్నయ్య, రఘురామ్, మట్టాసురేష్, పుల్లయ్య, మద్దమ్మ, సుమలత, కమలమ్మ, భారతి, గంగమ్మ, జోష్న, మట్లా యల్లమ్మ, మట్టా బాలమనోహర్, పుల్లయ్య తదితరులకు ఎమ్మెల్యే వైఎస్సార్ సీపీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి, అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ మద్దతుదారులు పార్టీలో చేరుతున్నారని చెప్పారు. నాయకులు, కార్యర్తలకు అండగా ఉంటామని, తగిన గుర్తింపునిస్తామని చెప్పారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసేందుకు నాయకులు కార్యర్తలు వైఎస్సార్‌సీపీ విజయానికి అంకితభావంతో కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్ చిన్నదస్తగిరి, పిడతల తిరుపమయ్య, చిన్నఖాసిం, రామాంజనేయులు నాగమయ్య తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల వైఎస్సార్‌సీపీ కంచుకోట

- అత్యధిక మెజార్టీనే ధ్యేయంగా పని చేయాలి
- వైఎస్సార్‌సీపీ శ్రేణులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, చిత్రంలో జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీకి కొలిమిగుండ్ల కంచుకోట అని మరో సారి నిరూపించాలని, తనతో పాటు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం కొలిమిగుండ్ల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఎన్నిక ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహ్యాలపై ఎమ్మెల్యే చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఎన్నికల చాలా కీలకమైనవని, 16 రోజులు మాత్రమే గడువున్నందును బాగా కష్టపడాలని సూచించారు. బూత్‌ల వారీగా ఇంటింటి ప్రచారం చేసి ప్రభుత్వం చేసిన మేలు గురించి ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించాలని కోరారు. రెండు రోజుల్లో మ్యానిఫెస్టో విడుదల కానుందని, వాటిపై విస్తృతంగా ప్రచారం చేయాల్సి ఉంటుందన్నారు. చాలా మంది సీనియర్ నాయకులు ఉన్నారని, వారి అనుభవాన్ని ఉపయోగించుకొని వైఎస్సార్‌సీపీ విజయమే ధ్యేయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా గ్రామాల్లో ఫ్యాన్ గుర్తు, ఈవీఎంలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి, నాయకుడు సత్తిగారి రామిరెడ్డి పాల్గొన్నారు.

బాబు మోసపూరిత హామీలు నమ్మొద్దు

బనగానపల్లె : చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మొద్దని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని క్రిష్ణగిరి, చెర్లోకొత్తూరు జ్వాలాపురం మీరాపురం, యాగంటిపల్లె గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. ఎంపీపీ మానసవీణ, అవుకు, బనగానపల్లె వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు తిరుపాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, పోచాశివారెడ్డి, గ్రామాల సర్పంచ్‌లు సుజాత, టీ నాగేశ్వరమ్మ, బండివరలక్ష్మీ, ఎంపీటీసీ మారం లక్ష్మీదేవి తదితరులతో కలిసి ఎమ్మెల్యే రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ సహకారంతో నియోజకర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశామన్నారు. క్రిష్ణగిరిలో 78 మందికి ప్రభుత్వ భూములు మంజూరు చేశామని, ఎన్నికల కోడ్ రావడంతో పంపిణీ చేయలేదన్నారు. ఎన్నికల అనంతరం భూపంపిణీ చేస్తామన్నారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు తనతోపాటు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు చిన్నప్పరెడ్డి మాధవరెడ్డి, బుచ్చిరెడ్డి, మనోహర్‌రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జనార్ధన్ రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, నాగేశ్వర రెడ్డి, శివప్రసాదరెడ్డి, కళాధర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, యామ చిన్నపుల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, వై బ్రహ్మానంద రెడ్డి, బోయ వెంకట్రాముడు తిరుపాల్, నాగార్జునరెడ్డి, తిరుతయ్య, సుధాకర్ నారాయణ పాల్గొన్నారు.

విస్తృతంగా వైఎస్సార్‌సీపీ నాయకుల ఎన్నికల ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీచైర్మన్


అభివాదం చేస్తున్న జయమ్మ


ప్రచారం నిర్వహిస్తున్న గుండం శేషిరెడ్డి


ఎన్నికల ప్రచారం పాల్గొన్న బూత్ కన్వీనర్లు

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగనన్న చేసిన మేలును గుర్తించి ఈఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బనాగనపల్లె ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిలను గెలిపించాలని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. శుక్రవారం రెండవ రోజు బెలుంలో పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో చిన్న పని కోసం మండల కేంద్రాలకు పోయి గంటల తరబడి ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తుండేదన్నారు. ఇప్పుడు మాత్రం ఉన్న ఊర్లోనే గ్రామ సచివాలయాల్లో సులభంగా సేవలు పొందుతున్న తీరును ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాచం మహేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి, నాయకులు బాచం వెంకటసుబ్బారెడ్డి, చంద్రారెడ్డి, దస్తగిరి, మాజీ ఎంపీటీసీ శీలయ్య, శివ, సుబ్బయ్య, సుబ్బరాయుడు, దానమయ్య,కొండయ్య పాల్గొన్నారు.

- **బనగానపల్లె :** మండలంలోని యనకండ్ల గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆమె కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీసుబ్బమ్మ, ఎంపీటీసీ సభ్యులు శ్రీవేణి, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు కోడూరు రామచంద్రారెడ్డి, సాంబ శివారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, బీసీ మహేశ్వరరెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి వడ్డె సుబ్బారాయుడు, గోరే తదితరులు పాల్గొన్నారు.
- మండలంలోని పలుకూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ రాష్ట ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారపు వెంకట్రామిరెడ్డి, మండ్ల భూపాల్‌రెడ్డి, కాటసాని పుల్లారెడ్డి, వడ్డెవెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.
- మండల కేంద్రం బనగానపల్లెతోపాటు గ్రామాల్లో శుక్రవారం వైఎస్సార్‌సీపీ బూత్ కన్వీనర్లు గృహసారథులు నాయకులు ఎన్నికల ప్రచారం విస్తృతం చేశారు. బనగానపల్లె పట్టణంలో కరీంబాగ్, ఈద్గానగర్, ఖానుముక్కల, పెండేకంటినగర్ తదితర ప్రాంతాల్లో వారు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు.
- **అవుకు:** మండల కేంద్రం అవుకు ఎస్సీ కాలనీ, బుడగజంగాల కాలనీలో వైఎస్సార్‌సీపీ ముఖ్యనాయకుడు చల్లా విగ్నేశ్వర్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఐదేళ్ల సీఎం జగన్ పాలనలో జరిగిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా చల్లా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు ఉప సర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,చల్లా ప్రణవ్‌నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డోన్‌లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

డోన్ : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ జాకీర్‌హుసేన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు దినేష్‌గౌడ్, ఆర్ట్ రమణలు 16, 17వ వార్డులలో శుక్రవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వారు వివరించారు.

- **డోన్ రూరల్ :** మండల పరిధిలోని కమలాపురం, కన్నపకుంట గ్రామాలలో శుక్రవారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కుమారుడు బుగ్గన అర్జున్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాల ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. గజమాలలతో సత్కరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. మంత్రి బుగ్గన డోన్ నియోజకవర్గాన్ని రూ.3,500కోట్లతో అభివృద్ధి చేశారని బుగ్గన అర్జున్‌రెడ్డి గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజ్‌కుమార్‌యాదవ్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, నాయకులు జయచంద్రారెడ్డి, సోమేష్‌యాదవ్, బొబ్బల శిరాంరెడ్డి, బుగ్గన మధుసుధన్‌రెడ్డి, చిన్న, ఎద్దుల శ్రీనివాసరెడ్డి, నల్లరామ్మోహన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, ఇస్కాల చిన్నారెడ్డి, లక్ష్మయ్య, యువజన విభాగం అధ్యక్షుడు చిరంజీవి, కన్నపకుంట సర్పంచ్ కళ్యాణి పాల్గొన్నారు.
- **ప్యాపిలి :** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైయస్సార్‌సీపీని గెలిపించాలని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్ అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొమ్మిమమర్రి,సిద్ధనగట్టు ,గుట్టలపల్లి గ్రామాల్లో ఆయన శుక్రవారం ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి,వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి,జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఆయన ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జలదుర్గం గ్రామంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అల్లుడు కిరణ్‌కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. న్యాయవాది నాగభూషణంరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు బోరెడ్డి రాము, ప్యాపిలి ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఎస్సీ కాలనీలో ప్రచారం చేస్తున్న చల్లా


16వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న వైస్ చైర్మన్, కౌన్సిలర్లు


కమలాపురం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి


అర్జున్‌రెడ్డికి హారతి పడుతున్న మహిళలు

ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీలో చేరిన అవుకు పట్టణ వాసులతో ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె రూరల్ : అవుకు పట్టణానికి చెందిన ఎనిమిది కుటుంబాలు టీడీపీని వీడి మళ్లీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. శుక్రవారం ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో పుల్లారెడ్డి, శివమ్మ, గుర్రాల వెంకటరాముడు, యనమల అప్పయ్య, దేవి, కొత్తపల్లి వెంకటరాముడు, పుల్లయ్య, భాగ్యలక్ష్మీ తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ విజయానికి అంకితభావంతో కృషి చేయానలి సూచించారు. కార్యక్రమంలో నాయకులు కునుకుంట్లహరి, బుగ్గరామచంద్రుడు, వేటూరి రమణ,గుర్రాల వెంకట సుబ్బరామయ్య పాల్గొన్నారు.

37 మంది అభ్యర్థుల నామినేషన్లకు ఆమోదం

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె శాసనసభ ఎన్నికలకు పోటీకీ మొత్తం 37 మంది అభ్యర్థులు నామినేషన్లను ఆమోదించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కామేశ్వరరావు శుక్రవారం తెలిపారు. మొత్తం 42 మంది అభ్యర్థులు తమ నామినేషన్ల దాఖలు చేయగా ఐదుగురి దరఖాస్తులను తిరస్కరించినట్లు ఆర్ఐ తెలిపారు.